# గోపిగాడి నామరహస్యం

**జయంతి రామారావు**

ఒంగోలునుంచి మా మామ గారికి విశాఖపట్నం బదిలీ అయిందని తెలిసి, దగ్గరలో కొచ్చేరు కదా అని చూడ్డానికి వెళ్లేను. గోపీగాడు గుమ్మంలో గోళీకాయ లాడుతూ,

"అదుగో జల్ల! తే, రెండు బిస్కట్లు, తే," అంటూ తమ్ముణ్ణి బెల్లిస్తున్నాడు.

"అమ్మా చూడే, అన్నిగాడు బిస్కత్తు లిచ్చి మంటున్నాడూ" అంటూ దీర్ఘం తీస్తూనే వంటింట్లోకి దాడుతీశాడు బుచ్చిగాడు, ఋష్య మూక పర్వతంమీదికి పరిగెడుతున్న సుగ్రీవుడి లాగ.

ఇవ్వకుండా పారిపోతావుకదూ, వెధవా! చూడు నిన్నేంచేస్తానో" అని గోపీ వెంట పడబోతూంటే,

"తగ్గవోయ్ బావా! కొంచెం శాంతించు" అంటూ వెనకనుంచి హఠాత్తుగా రెక్కపట్టుకున్నాను.

ఆ కుదుపుకి తిరిగిచూసి ఆశ్చర్యంతో


"అమ్మా బావొచ్చేడేవ్" అంటూ వంటింట్లోకి పరిగెత్తేడు గోపీ. ఆ తరవాత పలకరింపులు, కుశలప్రశ్నలు మొదలైనవన్నీ అయ్యాక, కాఫీ తాగి, స్నానంచేసి సావకాశంగా కూర్చున్నాను మా బావమఱదులతో పండిత గోష్ఠికి.

ఒకళ్లని కాదంటూ ఒకళ్లు, చివరికి ఏదీ అర్థకాకుండా, ఎడతెఱిపి లేకుండా చెప్పుకుపోతున్నారు కబుర్లు. ఒక రకమైన యంత్రంలా నేను "ఊఁ" కొడుతూ ఉంటే, ఒంగోలు సంగతులు, విశాఖపట్నం వింతలు, సినీమా విశేషాలు, వాటిమీద విమర్శలూ, అన్నీ రేడియో ప్రోగ్రాములా జరిగిపోతున్నాయి. మధ్య మధ్య గోపీ గొంతుకమాత్రం మిగతా వాళ్లని అదమాయిస్తూ, అందరిలోకీ ధాటీగా వినిపిస్తున్నది.

"ఆఁ, అన్నీ చెప్పేవుకాని అసలు విషయం కదిపేవుకావు గోపీ!" అన్నాను ఒక్కమారు స్విచ్ ఆఫ్ చేస్తూన్నట్లు. "ను ప్వేక్లాసు చదువుతున్నావ్?"

"క్లాసుకాదు. ఫర్డ్ ఫారం" అన్నాడు ధాటీగా, అసలే వత్తు 'ఫా' మీద మరింత వత్తుతూ.

"అబ్బా! అందుకనే నేమిటి



"తగ్గవోయ్ బావా! కొంచెం శాంతించు!" అంటూ వెనకనించి రెక్కపట్టుకున్నాను.

యింకాచిన్నపిల్లల్తో గోళీలాడుతూ, బిస్కట్లూ పిప్పరమెంట్లూ కాజేస్తున్నావ్?" అన్నాను ఎగతాళిగా.


ఆమాటతో గోపీకి ఎక్కడలేని ఆత్మాభిమానం ఎత్తుకొచ్చింది. సీరియస్‌గా ముఖంపెట్టి,

"అసలా వెధవతో నే నాడననే అన్నాను. కాని వాడే పందెం వేద్దాం రమ్మని, జిల్లకి రెండు బిస్కట్లూ, జానకి ఒకటే అని, నేను గెలవగానే ఇవ్వకుండా పారిపోతున్నాడు, "అమ్మో" అంటూ మేకలాగ. అలాంటివాడు ముందెందుకు పందెం వెయ్యాలి?" అని 'లా పోయింటు' తీశాడు గోపీ.

"అవును. నీదగ్గర బిస్కట్లు లేకపోయినా, ఎలాగా గెల్చేస్తానుకదా అనే ధైర్యంతో నువ్వు పందేనికి ఒప్పుకున్నావ్. వాడిదగ్గర బిస్కట్లున్నా, అమ్మదగ్గరకి పారిపోవచ్చు ఎలాగా యివ్వక్ఖరలేదుకదా అని ఆటకోసం వాడు పందెం వేసేడు. అంతే యిసకతక్కెడా, పేడతక్కెడాను మీ రిద్దరూ. అసలు చిన్నప్పుడు నువ్వుమాత్రం, ఆడుతూండగా నేను గెలిస్తే యిలాగే బామ్మదగ్గరకి పారిపోయేవాడివి కావేంటి? నీదుతమ్ముడు వాడయా నీరజాక్ష!" అంటూ ఆలాపనతో అంతం చేశాను.

ఇంతట్లో బుచ్చిగాడూ వాళ్లంతా 'హలో హలో' మంటూ ఒక్కసారి వీధులోకి పరుగెత్తేరు. 'ఇదేమిట్రా' అని నేను విస్తుపోయి చూస్తూంటే,

"సినిమా కారొస్తున్నాది. అందుకూ" అని "నేనుకూడా



మెడపొడుగు మోహనాంగి

ఫొటో : జి. రామమూర్తి (మద్రాసు)

పేపరు తెస్తానుండు' అంటూ గోపీ పరిగెత్తేడు.

"ప్రేమకోసమై వలలో పడెనే పాపం-పసివాడు. అయ్యో పాపం పసివాడూ" అంటూ బ్యాక్ గ్రౌండుసాంగు కాబోలు వినిపిస్తోంది. అంతట్లో గోపీ "పేడకోసమై గేదెను కొననే. పాపం ముసలమ్మా అయ్యో పాపం-ముసలమ్మ" అని పాడుతూ "జై పాతాళభైరవి" అంటూ చేత్తో పేపరు పట్టుకొని ప్రత్యక్షమయ్యాడు.

"పాతాళభైరవి బాబా! నిన్ననే వచ్చింది. ఇవాళనుంచి రోజుకి మూడాటలు ఎంతో బాగుంటదట. నిజంగా నువ్వునమ్మవు

గాని, టిక్కెట్లదగ్గర పీకలు పీకలూ తెగిపోతున్నాయంటే నమ్మ. పోలీసులొచ్చి 'క్యూ'లో నిలబెట్టబోతే దానితోక రేడియోపార్కు దాకా వచ్చిందట."

"ఓస్ అంత కోతే-కాదుకాదు తోకే? ఆ ప్రొప్రయిటరు తప్పు చేశాడుగాని, కారుని తిప్పుతూ, పెట్రోలు కాల్చడం కంటె, నీకో కాంప్లిమెంటరీ టిక్కెట్టు పారేస్తే, పదింతల పబ్లిసిటీ చేసుండే వాడివి. పోనీ మరేంచేస్తాం అతనికా అదృష్టం లేదు. అయితే యింకేమి తేమి ఆడుతున్నాయి?"

"స్వర్ణాలో ప్రేమ, లక్ష్మిలో పుట్టిల్లు, మినర్వాలో అత్తింటికాపురం. తర్వాత మా స్కూలు కెదురుగుండా మైదానంలో 'గ్రేట్ యీస్టరన్ సర్కస్' అవుతోంది. మొన్న మేమంతా వెళ్ళి చూశాం అదీ బాగానేవుంది."

"నేనూ ఆ సర్కస్‌ని విజయనగరంలో చూశాను. సరేగాని మీ స్కూలెన్నిగంటలకి?"

"పదిగంటలకెళ్ళి ఒంటిగంట కొచ్చేస్తాను" అంటూండగా

"టైమైందికాబోలు అన్నానికి రావురా గోపీ" అంటూ వంటింట్లోంచి "కాల్"వచ్చింది. "ఇదిగో వచ్చేస్తున్నా" అంటూ వెళ్ళిపోయాడు గోపి.

నేనూ ఒక ఆంధ్రపత్రిక తీసి చదువుతూ అక్కడేకూర్చున్నాను. అంతవఱకూ సమపాళంగా ఉన్న శీతాకాలపు ఎండ కొంచెం చురుక్కుమనడం ప్రారంభించింది. అంతట్లో ఎవరో యిద్దరు కుఱ్ఱాళ్ళు వచ్చి,

"రామకృష్ణ ఉన్నాడా అండి?" అన్నారు.

"రామకృష్ణెవరు?" అని అడిగాను పత్రిక చదువుతున్న పరధ్యానంలోనే.

"ఈఇంట్లో ఉండే కుఱ్ఱవాడూ" అన్నారు వాళ్ళు.

"ఈయింట్లో రామకృష్ణ అని ఎవరూ లేరు. వాళ్ళీయిల్లు ఖాళీచేసి వెళ్ళిపోయారు" అని ధీమాగా చెప్పేశా. అంతధీమాగా ఎలా చెప్పేశానంటారేమో? మా మామావాళ్లూ యిక్కడికి కొత్తగా వచ్చేరుకదా. అంతకుముందీయింట్లో ఆ కుఱ్ఱవాడెవడో ఉండేవాడు కాబోలని గెస్ చేసి చెప్పేశా!

అయితే ఆ యిద్దరు కుఱ్ఱాళ్ళు మాత్రం నావేపు తేరి పారచూసి వెళ్ళిపోయారు. తరవాత గోపీ పుస్తకాలుపట్టుకొని స్కూలుకి వెళ్ళిపోతూ,

"ఒంటిగంటకొచ్చేస్తాను" అన్నాడు.

"రైట్ చీరియో" అంటే "టాటటా" అంటూ వెళ్ళిపోయాడు.

భోజనం అయినతర్వాత 'ఫార్మాలిటీ'కోసం పడక చిత్తగించాను. కాని మధ్యాహ్నం నిద్ర అలవాటు లేకపోవడంవల్లనో కన్ను మూసుకున్నా కునుకు పట్టకుండా ఉంది. అలాగే, కటకటాల్లోంచి గళ్లుగళ్లుగా ఎండా నీడా పడుతూంటే ఆగళ్లతో నా దుప్పటీ గళ్లని సరిజేస్తూ, చూస్తూ పడుకున్నాను. ఎప్పుడు నిద్రపట్టిందో తెలియదుగాని గుమ్మంలోంచే "కాఫీ పెట్టండర్రోయ్" అన్న గోపీగాడి కేకతో తెలివొచ్చింది. వెంటనే మళ్లీ ఒక టక్కు వేశాను.

పుస్తకాలింట్లో పెట్టేసి గోపీ వచ్చి "ఓస్ దొంగనిద్దర" అంటూ దుప్పటీ లాగేశాడు. ఇంకా నేను లేవకపోవడంచూసి.

"పగటి పూట నిద్రింపరాదు. చెట్టుక్రింద పండు కొనరాదు" అంటూ తన సైన్సుపాఠం వల్లించి "ఈ మాత్రం తెలీదు. మళ్లీ పెద్ద బి. యస్. సి ఆనర్సు చదువుతున్నాట్ట ఆనర్సు వట్టిడాబే" అన్నాడు, భారతయుద్ధం అయిపోయింతర్వాత మడుగులో దాగున్న దుర్యోధనుణ్ణి పైకి రప్పించడానికి కృష్ణుడూ ధర్మరాజూ ఎత్తిపొడిచినట్టు.

"అయ్యో తెలివా!" అన్నాను హారాత్తుగా లేచి కూచుంటూ "పాపం, యిప్పుడు నువ్వు పగలనుకుంటున్నావు కాబోలు. ఒక్కమారు అమెరికా వెళ్లిచూడు. వాళ్లంతా నాలాగే రెండోఝామునిద్దర్లో ఉంటారిప్పుడు తర్వాత చెట్టుకింద పండుకొనకూడదని మీ మేష్టరు చెప్పేదేమిటి, ఎవరికీ తెలియనట్టు? ఎంత తెలివితక్కువవాడైనా చెట్టుమీద ముగ్గి, పండిన పండుకొంటాడు గాని చెట్టుకింద రాలినపండు ఏరమైనా ఆడతాడా?"

"అదికాదు నేనంటున్నది..."

"అవునదే కాదనే నేనూ అంటున్నా. సరేగాని మేట్నీ కెళ్దామా?"అని మెల్లిగాఅన్నాను.

"ఓ, వెళ్దాం నాకెంతో సరదా... అరె!...మాకిప్పుడు స్కూలుందే

# గోపీగాడి నామరహస్యం

ఎలాగ?" అంటూ గోపీ ఆందోళనపడ్డాడు.

"ఉదయం, ఒంటిగంట కొచ్చేస్తానన్నావ్?"

"అవును. కానీ మళ్ళీ రెండుగంటలకెళ్ళి నాలుగుగంటలకి రావాలి. ఇవాళ మా నాన్నగారు కూడా యింట్లోనే ఉన్నారు. ఎలాగా?" అంటూ చెప్పరాని ఆవేదన పడి పోతున్నాడు.

"సరేలే. తరువాత వెళ్దాం. నాకూడా కొంచెం నిద్దరొస్తున్నాది. ఫస్టు షో కెళదాంలే." అని సర్దేశాను అనవసరంగా తొందరపడ్డానే అని విచారిస్తూ.

కాఫీ పట్టుకొచ్చియిస్తూ "వెళ్లిపోతున్నా" అన్నాడు గోపీ 'మెలాంకలీ'గా.

"మీదే సెక్షను?" అనుకోకుండా అడిగేశాను.

"ఎ. డివిజను. ఏం ఎందుకూ?" అన్నాడు.

"ఏమీలేదు. వట్టినే"

వెళ్లడానికిష్టంలేక యింకా అక్కడే తచ్చాడుతూఉంటే "ఏంరా గోపీ యింకా టైముకాలేదా రెండూ పదవుతూవుంటే" అన్న వాళ్లమ్మగారి అదమాయింపుతో వధ్యస్థానానికి నెట్టుకుపోబడుతున్న మేకపిల్లలా వెళ్లిపోయాడు గోపీ ఆ పసిహృదయానికి అప్పట్లో కసాయివాడి కత్తిలోకంటె కన్నతల్లికంఠంలోనే ఎక్కువ కఱకుదనం కనిపించిందేమో? అనిపించింది! పాపం!

ఈ విచారంవల్లనైతేనేం, వేడి వేడి కాఫీవల్లనైతేనేం, మరి నిద్ర పట్టిందికాదు. కాని కాఫీ పడ్డంతో, కత్తిలాంటి ఆలోచన ఒకటి తళుక్కున మెఱిసింది బ్రెయినులో.

"తిన్నగా స్కూలుకే వెళ్ళి, గుప్ చుప్‌గా గోపీగాణ్ణి తీసుకొని మేటనీకి కొట్టేదాం" అని లేచి పెరట్లోకెళ్లి మొఖం కడుక్కున్నాను. అరనిమిషంలో టాయిలెట్టయి వేగంగా బయలుదేరాను. రోడ్డుమీదికొచ్చింతర్వాత జ్ఞాపకం వచ్చింది" అరె వాళ్ల స్కూలుపేరేదో అడగడం మరిచిపోయినానే"అని. పోనీ ఇంట్లో అడుగుదామంటే పోల్చేస్తారేమో మామయ్యగారుకూడా యింట్లోనే ఉన్నారు. అయినా సర్కస్ టెంటుకి ఎదురుగుండా వాళ్లస్కూలని చెప్పేడుకదా! నోటిలో నాలిక ఉండగా ఆమాత్రం కనుక్కోలేకపోతామా?" అని సైకిలు రిక్షా మాట్లాడి.

"సర్కస్‌దగ్గరకితీసుకుపోవోయ్" అన్నాను.

"సర్కస్ మేటనీ లేదు బాబూ" అన్నాడు వాడు జంకుతూను.

"సర్కస్‌కి కాదు. దానికెదురుగుండా ఒక స్కూలుఉంది. అక్కడికి" అన్నా. మొత్తంమీద నేను నోట్లోంచి నాలిక తీసే అవసరమే లేకుండా తిన్నగా స్కూలుగేటు దగ్గరే దింపేశాడు వాడు. లోపలికి ప్రవేశించాను. అన్ని క్లాసుల్లోను పాఠాలవుతున్నాయి. అందులో 'ధర్డుఫారం 'ఏ' ఎక్కడుందో? ఎవరినేనా అడుగుదామంటే మన 'డిగ్నిటీ'కి లోపం! అంచేత "ఏమైతే అయింది, అటునుంచే నరుక్కువద్దా" మనుకుని తిన్నగా ఎదురుగుండా ఉన్న హెడ్మాష్టరు రూములోకే దారితీశాను.

"గుడ్ మార్నింగ్ సార్" అన్నాను.

"గుడ్ మార్నింగ్ రండి కూర్చోండి" అని కుర్చీచూపించి "ఏమైనా పనిమీద వచ్చారా" అన్నారు హెడ్మాష్టరుగారు.

"ఆఁ ఏమీలేదు. మా అంకుల్సన్ యిక్కడ థర్డుఫారం చదువుతున్నాడు. వాడి ప్రోగ్రస్ ఎలాగుందో ఒకమారు భోగట్టా చేద్దామని."

"ఓ అలాగా? ఆ కుఱ్ఱవాడి పేరు?"

డి గోపాలరావు థర్డుఫారం 'ఏ' అన్నాను తడుముకోకుండా.

అదో కాగితం మీద వ్రాసి ప్యూన్‌ను పిలిచి

"ఈ పేరుగల కుఱ్ఱవాణ్ణి పంపించమని థర్డుఫారం ఏ. మేష్టరుతో చెప్పు" అని పంపించారు హెడ్మాష్టరుగారు.

తరవాత ఎలిమెంటరీ ఎడ్యుకేషనుమీదా, హైస్కూలు విద్యావిధానం మొదలైన వాటిమీద ప్రసంగిస్తూ.

"అన్నట్టు నిరుడు పబ్లిక్కు మీ స్కూలు పెర్సెంటేజి ఎంతండీ? అని ప్రశ్నించాను.

"ఏమిటో అంత 'సేటిస్ఫేక్టరీ'గా రాలేదండి. ఫిఫ్టీనైను పెర్సెంటు. ఈయేడు సెవెంటీ దాటుతుందని 'ఎక్స్పెక్టు' చేస్తున్నాం." అన్నారు హెడ్మాష్టరుగారు

"ఏమీ ఫిఫ్టీనైనే *It is a fairly good percentage*" అయినా మీ

*ambition* కి మెచ్చుకోవాలి లెండి. అసలిక్కడ యిటువంటి సిన్సియరు *Instruction* ఉంటుందనే పట్టుపట్టి, మా అంకుల్‌తో దెబ్బలాడి మరీ వేయించాను యీ కుఱ్ఱవాణ్ణిక్కడ" గర్వమనికోశానో సారకాయకోత.

"అవునవును" అని బుఱ్ఱ తటపటాయించి హెడ్మాష్టరేదో రాసుకోవడం మొదలెట్టాడు.

"కొంపతీసి కొత్తవాణ్ణికదా అని నాదగ్గర డబ్బీలు కొట్టడంలేదుకదా యీ హెడ్మాష్టరు" అనుకున్నా. "అలా అయినా మనకోతకి, అతని డబ్బీకి చెల్లయిపోతుందిలే" అని సంతృప్తి పరుచుకున్నాను.

ఇంతట్లో ద్వారందగ్గరేదో చప్పుడవుతోంది. అక్కడెవడో కుఱ్ఱవాడు పిల్లిలా నక్కుతూ నిల్చున్నాడు.

"ఎవర్రా అది" అన్నారు హెడ్మాష్టరుగారు మేఘగంభీరస్వరంతో. ఆ కేకతో అసలే భయంతో సగం చచ్చినకుఱ్ఱాడు బయటికొచ్చాడు. నేను వాడి ప్రవర్తనంతా గమనిస్తున్నాను.

"ఎవరు నువ్వు" హెడ్మాష్టరుగారడిగేరు.

"నేనా-నేనాండి? థర్డుఫారం ఏ."

"ఎందు కొచ్చా విక్కడికి? ఇప్పుడు మీ కేమిటి?"

"సోషలు."

"సోషల్‌స్టడీస్, మేష్టారెవరూ లేరా?"

"ఉన్నారండి."

"ఏం చేస్తున్నారు." బుఱ్ఱవంచి రాసుకుంటూ అడిగారు

"పారం చెప్తున్నారండి."

"అయితే పారం చెప్తూంటే నువ్వెందు కొచ్చేవురా బడుద్ధాయి?" అన్నారు ఒక్కమారు తలెత్తి చేతిలో తిరగేసిన పెన్నుతో బల్లమీద కొడుతూ, దాంతో వాడు హడలిపోయి.

"నేను రాలేదండి. మేష్టారే పంపించేరండీ" అంటూ ఏడుపు మొహంపెట్టేశాడు.

"ఏం? ఏమేనా అల్లరిచేశావా?" అన్నారు హెడ్మాష్టరుగారు బుఱ్ఱ టకాయిస్తూ.

"లేదండీ. నేనేం చెయ్యలేదండీ" అంటూ సప్తమస్వరాన్ని ఆలాపించడానికి సిద్ధంగా ఉన్నాడు. అంతట్లో ప్యూనువచ్చి,

"ఇతడేనండి మీరు కాగితం మీద వ్రాసిన కుఱ్ఱవాడు" అని లోపలికి నెట్టేడు.

"ఓహో అలాగా, ఆ మాట యిందాకే చెప్పలేకపోయావా?" అని "రావోయ్ అబ్బాయ్ నీకోసం మీ వాళ్లెవరో వచ్చారు" అంటూ నావేపు తిరిగి, మీ రేమిటండీ అలా చూస్తారు? ఇంకా మీ వాడు కాదేమో ననుకున్నాను" అన్నారు హెడ్మాష్టరుగారు.

"వీడు మా వాడు కాడే" అన్నాను.

"అరె! మీవాడు కాడూ?" అని ఆశ్చర్యపడి, ప్యూన్‌ని పిలిచి,

"ఈ కుఱ్ఱవాణ్ణెందుకు తీసుకువచ్చావ్" అన్నారు తీక్ష్ణంగా.

"ఇతనే ఆ పేరుగల కుఱ్ఱవాడని చెప్పి మేష్టారు పంపించేరండీ" అన్నాడు.

"ఒరేఅబ్బాయ్‌నీపేరేమిట్రా?" అని కుఱ్ఱవాణ్ణే ప్రశ్నించేరు హెడ్మాష్టరుగారు.

"గోపాలరావండీ."

"ఏం గోపాలరావు"?

"డి అండీ"

"థర్డుఫారమేనా?"

"అవునండీ"

"ఏ డివిజను?"

"ఏ. డివిజను"

"అరె. అయితే మీ రేమిటండీ యిలా అంటారు?" అని నా వేపు తిరిగి అని,

"మీ క్లాసులో నువ్వు కాక యింకెవడేనా గోపాలరావనే కుఱ్ఱవాడున్నాడా?" అని కుఱ్ఱవాణ్ణి ప్రశ్నించారు పత్తేదారులాగ.

"లేడండీ"

"ఆశ్చర్యంగా ఉందే" అంటూ గడ్డంకింద చెయ్యిపెట్టుకుని ఆలోచిస్తున్నారు హెడ్మాష్టరుగారు.

"మా వాడు కొత్తగా యీ మధ్యనే జాయిను అయ్యాడు లెండి. జీతం కట్టేశామనుకోండి. కాని యింకా పేరు వెయ్యలేదేమో?" అన్నాను.

"అలా ఉండదండీ పేరు లేకపోతే క్లాసులోకి ఎడ్మిషనే ఉండదు."

"ఒరే నువ్వు వెళ్లి మీ మేష్టార్ని ఎటెండెన్సు రిజిష్టరు పట్టుకొని రమ్మను." అని కుఱ్ఱవాణ్ణి పంపించేశారు.

కొద్దిసేపట్లో 'చిత్తం' అంటూ వచ్చారు మేష్టరుగారు.

"మీ క్లాసులో ఇద్దరు గోపాలరావులు ఉన్నారా? అందులో కొత్తగా యీమధ్యను జాయినుఅయిన కుఱ్ఱవాడుగాని..."

"చిత్తం లేరండీ. ఇందాక తమ వద్దకు పంపించిన కుఱ్ఱవాడొక్కడే. డి గోపాలరావు. అతడే నా

సెకెండు ఫారంనుంచి ప్రమోటయి వచ్చినవాడే. కాని యీమధ్యనే ప్రవేశించిన కుఱ్ఱాళ్లలో ఒకతని పేరు మాత్రం గోవిందరావు" అని ఊరుకున్నాను.

"గోవిందరావెలా అవుతాడండీ, మేమంతా యింట్లో గోపీ, గోపీ అని పిలుస్తూంటేనూ కాదా?"

"అయినా ఒకమారు తమరే వచ్చి స్వయంగా చూసుకుంటే అనుమానం తీరిపోతుంది" అని మేష్టారు నాకు విజ్ఞాపన చేశారు.

"అవునండీ మీరే వెళ్లి క్లాసులో చూసుకుంటే తెలుస్తుంది." అని సలహాయిచ్చారు హెడ్మాష్టరుగారు.

"కొంపదీసి యీ స్కూలే కాదేమో, యీ గొట్టుపక్కల మరెక్కడైనా యింకో హైస్కూలుందో నేమిటో" అనుకొని "అడుగుతే మనగుట్టు బయటపడుతుంద"ని ఆలోచించి, తేలుకుట్టిన దొంగలా నడుస్తున్నాను మేష్టారి వెనకాల. క్లాసంతా కలయచూశాను. గోపీగాడు కనపడలేదు.

"ఈ స్కూలే కాదుగ"అనేసుకున్నాను మనస్సులో. మేష్టారెవరో కుఱ్ఱవాణ్ణి,

"గోవిందరావు ఇవాళ క్లాసుకి వచ్చేడా?" అని అడుగుతున్నారు. అంతట్లో ఇందాక హెడ్మాష్టరుగారి దగ్గరకొచ్చినకుఱ్ఱవాడు నన్ను చూసి

"మీరు రామకృష్ణకోసం వచ్చేరుకదండీ" అన్నాడు. వెంటనే ఉదయమెక్కడో రామకృష్ణన్న పేరు విన్నట్లు తోచి, జ్ఞాపకం తెచ్చుకొని,

"ఇవాళ ఉదయం నువ్వేనా మాయింటికి వచ్చావు?" అని అడిగాను.

"అవునండీ. పెద్దమేష్టారిగదిలో మిమ్మల్ని చూసి, నేను చెప్పేసరికి, పుస్తకాలు నాకొప్పగించి, క్లాసు అసిస్టెంటుని చూడమని, రామకృష్ణ పరిగెత్తేడండీ మిమ్మల్ని చూడ్డానికి."

"అరె. అయితే మాకు కనిపించలేదే" అన్నాను గాభరా పడుతూ

"వెనకతోవంట పెద్దమేష్టారిగది కిటికీదగ్గరకి వెళ్లుంటాడండీ" అన్నాడు వాడు దొంగాడి జాడ దొంగాడికే తెలియాలన్నట్లు.

"ఏదీ వెళ్లి పిల్చుకురండి" అని మేష్టారనేసరికి తుఱ్ఱుమన్నారు ఇద్దరు కుఱ్ఱాళ్లు.

"ఓహో! ఆకుఱ్ఱవాడా? అతను కొంచెం చురుకైన పిల్లవాడేనండి. క్లాసుకి మోనిటరుగా నియమించాను తెలివైనవాడనే" అన్నారు మేష్టారు నవ్వుతూ. ఇంతట్లో ప్రత్యక్షమయ్యాడు గోపీ యిద్దరు మిత్రుల మధ్యను.

"ఏంరా గోపీ ఎక్కడికి పారిపోయినావ్?" అన్నాను.

"నిన్ను చూడ్డానికే."

"ఏంహోయ్ రామకృష్ణా! నీ పేరు రామకృష్ణ కాదూ? అన్నారు మేష్టారు.

"రామకృష్ణేనండీ"

"అదేంట్రా గోపీ! నీపేరు గోపీ కాదూ?"అని అడిగాను హఠాత్తుగా.

"అవును గోపీనే" అన్నాడు చిలిపిగా.

"ఓహో అయితే అదంతా సుగుభక్షనేమిటి? గురువుగారు నంది అంటేనంది పంది అంటేపంది. భలే. పరమానందయ్య శిష్యుడివే" అన్నాను నవ్వుతూ. పరమానందయ్య అనగానే కోపం వచ్చిందో ఏమిటో,

"అదేమిటండీ మీరింకా అనుమానిస్తారు? ఆ అబ్బాయి పేరు రామకృష్ణే అయితేను. రిజిస్టరులో కూడా అలాగే ఉంది. చూడండి" అన్నారు సీరియస్‌గా.

"అవును బావా! నా అసలు పేరు డి. వి. రామకృష్ణ. కాని ఇంట్లో అంతా గోపీ అని పిలుస్తారు. అంటూ అప్పుడు [illegible] నా మరహాస్యాన్ని [illegible] - కాదు - రామకృష్ణ.

"భలే మంచి ఫార్సు జరిగింది. గోపీ గోపీ అని అంతా పిలుస్తూంటే నీపేరు గోపీనాథో గోపాలరావో అయి ఉంటుందని, కాని గోపీనాథ్ అనే పేరు మనలో సాధారణంగా ఉండదు కాబట్టి గోపాలరావనే గెస్ చేసి తడుముకోకుండ చెప్పేశా హెడ్మాష్టరుగారిదగ్గర. బాగానే ఉందిగాని మీనాన్నగారెందుకో నిన్ను తీసుకురమ్మన్నారు పద. మేష్టారూ, యీకుఱ్ఱవాణ్ణి తీసుకెళ్తున్నానండీ," అని చెప్పేసి బయలుదేరాం. బయటకి వచ్చిన తర్వాత "పుస్తకాలో" అన్నాను.

"అవన్నీ ఇదే యింటికి బస్‌పోస్టు చేసేశాను. నువ్వు వచ్చేవని తెలియగానే పుస్తకాలు వాడికప్పగించి క్రిందికి లీవు పుచ్చుకున్నాను" అన్నాడు పెద్ద హీరోలాగ.

"సాహసివిరా డింగ్రీ కా! పాతాళభైరవి నిన్ను [illegible] దిగా [illegible] హీరో, [illegible] సినిమాకు పోలుకి......"

★